మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

పొల్యూషన్ ఫ్రీ దీపవళి జరుపుకోవాలి

అందోలు-జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి

జోగిపేట, నవంబర్ 9, ప్రభాతవార్త: పొల్యూషన్ లేకుండా దీపావళి వేడకలు జరుపుకోవాలని అం దోలు-జోగిపేట మున్సిపల్ కమీషనర్ తిరుపతి కోరారు. గురువారంనాడు జోగిపేట పట్టణంలోని భగత్‌సింగ్‌రోడ్‌లో మట్టి ప్రమిదల్లో దీపాలను వెలిగించారు. స్వచ్ దీపావళి-శుభ దీపావళి ప్రచా ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ప్లాస్టిక్ ప్రమిదలను ఉపయో గించకూడదని, కాలుష్యకారనమైన పటాసులు కాల్చకూడద ని విజ్ఞప్తి చేశారు. శానిటరీ ఇన్స్‌పెక్టర వినయ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, మెప్మా టిఎంసి బిక్షప తిగౌడ్, ఆర్ఐ నారాయణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి ప్రమిదల్లో దీపాలు వెలిగిస్తున్న కమిషనర్ తిరువతి

పోలీసుల తనిఖీలో నగదు పట్టివేత

నిజాంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త ఃి నిజాంపేట మండల కేంద్రంలోని పోలీస్ చెక్‌పోస్టు వద్ద గురు వారం రోజున ఎలాంటి అనుమతులు లేకుండా కారులో తీసుకొని వెళ్తున్న రూ.1,14.050లను నిజాంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి మా ట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజలు ఎవరు 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లరాదని తెలిపారు. అనంతరం తనిఖీ లు నిర్వహిస్తున్న సమయంలో మాజీ మంత్రి జోగు రామన్న వాహనాన్ని ఆపి సోదాలు నిర్వహించారు.

నగదు పట్టుకున్న దృశ్యం

కాంగ్రెస్, బిజెపిల మాయ మాటలు నమ్మొద్దు

హరీష్‌రావు తరుపున నామినేషన్ దాఖాలు చేస్తున్న దృశ్యం

నామినేషన్ల ఘట్టానికి నేటీతో తెర

గజ్వేల్ సిఎం, సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావు నామినేషన్లు దాఖలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు గానూ ఈనెల 30 జరిగే పోలింగ్‌లో భాగంగా నామినేషన్ల ఘట్టానికి నేటీ తెర పడనుంది. జిల్లాలో గురువారం మంచి రోజు కావడంతో గజ్వేల్‌లో సిఎం కెసిఆర్, సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావు, దుబ్బాకలో మెదక్ ఎంపి, బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిలు బిఆర్ఎస్ అభ్యర్థు లుగా తమ తమ నామినేషన్ పత్రాలు దాఖాలు చేశారు. జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులుగా మొత్తం 75 నామినేషన్లు దాఖాలు చేశారు. సిద్దిపేట లో బిఎస్పి అభ్యర్థిగా గాదగోని చక్రధర్‌గౌడ్, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా బొమ్మల ప్రవీణ్‌కుమార్, బిజెపి అభ్యర్థిగా దూది శ్రీకాం త్‌రెడ్డిలతో పలువురు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖాలు చేశారు. కాగా మంత్రి హరీష్‌రావు తరుపున మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజన్ను, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజి తవేణుగోపాల్‌రెడ్డి, ఎంపిపి శ్రీదేవిచందర్‌రావు, శశి యాదగిరి, మోహన్‌లాల్‌లు నామినేషన్ దాఖాలు చేశారు. గజ్వేల్‌లో హైద రాబాద్ శంకర్ హిల్స్ ప్లాట్ల బాధితులు 45 మంది ధరణితో నష్టం జరిగిందని నామినేషన్లు దాఖాలు చేశారు. దుబ్బాకలో నలుగురు, హుస్నాబాద్‌లో ఇద్దరు రాజకీయ పార్టీల నుంచి నామినేషన్లు దాఖాలు చేయగా నలుగు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖాలు చేశారు. నేటీతో నామినేషన్ల ఘట్టానికి తెరపడనుండ డంతో చివరి రోజు సైతం జిల్లాలో భారీగా నామినేషన్లు దాఖాలు కానున్నట్లు తెలుస్తుంది.

బిఎస్పి అభ్యర్థ్ిగా నామినేషన్ దాఖాలు చేస్తున్న దృశ్యం

మా గురువు లక్ష్మికాంతారావు బిఆర్ఎస్‌ను వీడమని చెప్పారు

మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్

మాట్లాడుతున్న గాడిపల్లి భాస్కర్

గజ్వేల్, నవంబర్ 9 (ప్రభాతవార్త): ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మణికొండ లక్ష్మికాంతారావు బిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపిలోకి వెళ్ళాలని గత నాలుగు నెలల క్రితం నాతో అన్నారని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. గురువారం గాడిపల్లి భాస్కర్ తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మణికొండ లక్ష్మికాంతారావుకు మేము 30 సంవత్సరాలుగా శిష్యులుగా ఉన్నా మని, గత నాలుగు నెలల క్రితం తన ఇంటికి వెళ్తే ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తన మాట వినడంలేదని మీరు వెళ్ళి ఈటలతో కలిసి ఆ పార్టీలో చేరి ఈటల గెలుపుకు కృషి చేయాలని చెప్పడం జరిగిందని, ఆయన మాటతో బిఆర్ఎస్‌ను వీడి బిజెపిలోకి వెళ్ళినట్లు తెలిపారు. మణికొండ లక్ష్మికాంతారావుకు ఏమి సొంత లాభం జరిగిందో తెలియదు కానీ ప్రస్తుతం గజ్వేల్ ప్రజలను మోసం చేసిన కెసిఆర్ పంచన చేరడన్నారు. అంతేకాకుండా నామినేషన్ వేసేందుకు కెసిఆర్ వెంట మద్దతుగా వచ్చి పాల్గొనడం బాధాకరమన్నారు. లక్ష్మికాంతారావు నాతో మాట్లాడిన సమయంలో బిజెపి సీనియర్ నాయకులు టేకులపల్లి రాంరెడ్డి, సుభాష్ చంద్రబోస్, పిడిచెడ్ వెంకట్‌రెడ్డి, కొన్నె రాజిరెడ్డి, రాంచంద్రా చారిలు ఉన్నారని, వీరి ముందే బిజెపి పార్టీలోకి చేరి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని సూచించారని, గురువు సమానంగా భావించి బిజెపిలోకి వచ్చామన్నారు. అలాగే గజ్వేల్ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీలో ఉండి ఏమి ప్రయోజనం చేయలేకపోతున్నం దున బిజెపిలో చేరినట్లు తెలిపారు. ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించితీరుతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేనిఫెస్టో కమిటీ సభ్యుడు కప్పర ప్రసాద్‌రావు, బిజెపి సీనియర్ నాయకులు ఎల్లు రాంరెడ్డి, జశ్వంత్‌రెడ్డి, రాంరెడ్డి, జశ్వంత్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి సింగం సత్తయ్య, నాయకులు రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ సుభాష్‌చంద్రబోస్, రాం చంద్రాచారి, కొన్నె రాజిరెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, రాజేశం, వెంకట్ గౌడ్, వెంకట్‌రెడ్డి, నరేష్, గాడిపల్లి అనూఫ్ పాల్గొన్నారు.

కలిసి పనిచేద్దాం... కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు,నవంబర్ 9,ప్రభాతవార్త: పటాన్‌చెరు కాంగ్రెస్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో ముందుకు వెళ్తానని, మీ అందరి ఆశీస్సులు అందించి సహకరిం చాలని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం పటాన్‌చెరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను, ముఖ్య నాయకులను కలిసి మద్దతును అభ్యర్థించారు. మీ అందరి సలహాలు, సూచనలతో ముందుకు వెళ్తానని, అందరి తోడ్పాటుతో ఎన్నికల క్షేత్రంలో ముందుకు వెళ్తా నని అన్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితులతో కాంగ్రెస్ అధిష్టానం తనకు టికెట్ కేటాయించిందని, గతం నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న ప్రతి నాయకులు, కార్యకర్త ఆశయాలకు తగ్గట్లు పనిచేస్తూ అందరిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేస్తానని తెలిపారు.

మంత్రి తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

సిద్దిపేట ప్రజలే దేవుళ్లుగా..అ ప్రజలే కుటుంబ సభ్యులుగా భావిస్తూ సేవ చేస్తు వస్తున్నాను ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీని అందిస్తారన్న నమ్మకం నాలో ఉందని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం అయన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ లు చేశారు. అనంతరం ఈద్గాలో, చర్చిలో ప్రత్యేక ప్రార్థ నాలు చేసి పార్టీ శ్రేణులతో కలిసి ఆర్డీఓ కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను దాఖా లు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. సిద్దిపేట నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేశానని తెలిపారు.5 యేండ్లు అభివృ ద్ధిపైన పరీక్ష రాశాను పరీక్షలోఎన్ని మార్కులు వేస్తారో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని సిఎం కెసిఆర్ దిక్సూచిగా నిలిపారని పేర్కొన్నారు. కొంత మంది నాయకులు సెన్సేషన్ కోసం సిఎం కెసిఆర్‌పై నోరు జారీ మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రా నికి బూత్ నాయకులు కాదు భవిష్యత్‌ను అందించే కెసిఆ ర్ లాంటి నాయకులు కావాలన్నారు. రాష్ట్రంపై కెసిఆర్‌కు ఉన్న అవగాణ ఏ పార్టీ నాయకునికి లేదన్నారు. బిజెపి, కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవా ల్సిన అవసరం లేదన్నారు. బిజెపి, కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే మరో పదేండ్లు వెనక్కు పోతామన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాలలో ఏలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు. 24 గంటలు ఉచిత విద్యుత్‌ను అం దిస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రమన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ తల్లి చేతిలో ఉంటే ఎంత జాగ్రత్తగా ఉంటుం దో సిఎం కెసిఆర్ చేతిలో రాష్ట్రం ఉంటే అంతే బాగుటుంద న్నారు. రిస్క్ తీసుకొని ఇతర పార్టీలకు ఓటు వేసే అవ సరం లేదన్నారు. అయన వెంట జిల్లా పరిషత్ చైర్మన్ వేలే టీ రోజాశర్మ సూడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, బాలకిషన్‌రావు, మల్లయ్య తదితరులు ఉన్నారు.

వెంకటేశ్వర అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ పత్రాలపై సంతకం చేస్తున్న మంత్రి హరీష్‌రావు



నామినేషన్ వేస్తున్న కొత్త ప్రభాకర్ రెడ్డి

కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తే దుబ్బాకను రెవెన్యూ డివిజన్ చేస్తాం

మంత్రి తన్నీరు హరీష్ రావు

దుబ్బాక, నవంబర్ 9, ప్రభాతవార్త: కొత్త ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే దుబ్బాకను రెవెన్యూ డివిజన్ చేస్తామని మంత్రి తన్నీరు హరీష్ హామీ ఇచ్చారు. గురువారం బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి హైదరాబాద్ ఆసుపత్రి నుండి అంబులేన్స్‌లో దుబ్బాక ఐడిసి కార్యాలయానికి వచ్చి నామి నేషన్ వేశారు. మంత్రి హరీష్ రావు, నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్‌లు దుబ్బాక పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ దుబ్బాకను అభివృద్ధి చేసింది దివంగత ఎమ్మెల్యే రామలింగా రెడ్డి అన్నారు. దుబ్బాకను అభివృద్ధి చేసింది నేనే అని చెప్పుకు తీరిగె రఘునంధన్ రావు దివంగత ఎమ్మెల్యే రామలింగా రెడ్డి ఉన్నప్పుడే దుబ్బాకకు అనేక నిధులు అధించడం జరిగిందన్నారు. దుబ్బాకలో ఏ అభివృద్ధి జరిగిందన్నా అది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వదే నన్నారు. దుబ్బాక అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్ రావు అబ ద్దపు మాటాలతో గెలిచారని, ఇచ్చిన హామీలు మరచి మళ్లి లేని పోని అబద్దాలతో గద్దె నెక్కుదాం అనుకుంటున్నాడు. అబద్దపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ప్రజలను కోరారు. కొత్త ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే దుబ్బాకను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామన్నారు. కేసిఆర్ ముచ్చటగా మూడో సారి తెలంగాణ సార్కర్‌ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. తెలంగాణ వచ్చాకే అనేక అభివృద్ధి పనులు చేసుకోవాడంతో పాటుగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసుకోవాడం జరిగిందన్నారు. బిజెపి అభ్యర్థి బై ఎలక్షన్‌లో ఇచ్చిన హామీలు ఎక్కడ బోయాయాని హేదేవ చేశారు. గతంలోనే దుబ్బాక ఆగ మైందని మళ్లి ఇప్పుడు కూడా ఆగం చేసుకోవద్దని కచ్చితంగా బిఆర్ఎస్‌కి మద్దతుగానిలువాలని దుబ్బాకను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయం

మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ

జోగిపేట, నవంబర్ 09, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రానుం దని మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ ధీమా వ్యక్తం చేశారు. గురువారం నాడు భారీ జనసందోహంతో ర్యాలీగా వచ్చి జోగిపేటలోని రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరకుంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లో మెజార్టీ అంసెంబ్లీ స్థానా లు గెలుపొంది కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఇకపోతే అందోలులో తాను చేసిన సేవలే తనను గెలిపిస్తాయన్నారు. ప్రజల ఆశీర్వాదం తనకుందని, భారీ మెజార్టీతో అందోలులో గెలవనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

జనసంద్రంగా మారిన జోగిపేట

అందోలు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ నామినేషన్ వేసిన సందర్భంగా జోగిపేటలో కాంగ్రెస్ జెండాలు రెపరెపలా డాయి. జోగిపేట పట్టణం మొత్తం జనసందద్రంగా తయారైంది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలనుంచి భారీస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావటంతో జోగిపేట కాంగ్రెస్ కండువాలు, జెండాలతో దద్దరిల్లింది. నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన జనం ఆటపా టలు, నృత్యాలు చేసుకుంటూ, పటాకులు కాలుస్తూ రావటంతో జోగిపేట పట్టణమంతా కోలాహలంగా మారింది. మొత్తానికి జోగిపేటలో కాంగ్రెస్ హడావుడి కనిపించింది. కాగా,

అందోలు అసెంబ్లీకి కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ

దామోదర్ రాజనర్సింహ ముందుగా అంతారంలోని విఠలేశ్వరాలయంలో పూజలుచేసి, అక్కడినుంచి అందోలులోని రంగనాథస్వామి ఆలయానికి వచ్చారు. అక్కడ పూజలు ,చేసిన అనంతం భారీ జనసందోహం మధ్యన ప్రచార రథంలో కూతురు త్రిషతో కలిసి జోగిపేటలోని రిటర్నింగ్ అధికారి కారాల్యయానికి చేరుకున్నారు. అనంతరం తన నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయనవెంబడి మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ పద్మనాభరెడ్డి, మాజీ స్కోర్ చైర్మెన్ సంగమేశ్వర్‌లు ఉన్నారు.



నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

కదలిన గులాబీ దండు

నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్లిన గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు,నవంబర్ 9,ప్రభాతవార్త: వేలాది మంది గులాబి దండు వెంట రాగా తల్లి, అక్కచెల్లెళ్ల ఆశీస్సులు తీసుకోని రుద్రారం గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో ప్రత్యే క పూజలు నిర్వహించి భారి ర్యాలీతో పటాన్ చెరు శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మైపాల్‌రెడ్డి నామినేషన్ల ప్రక్రియ సాగింది. మొదటగా పటాన్‌చెరు పట్టణం లోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులు అనంతరం అనంతరం స్వగృహంలో తల్లి మణెమ్మ, అక్క చెల్లెలు, మనుమరాళ్ల ఆశీస్సులు తిసుకోని సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. తదనంతరం రుద్రారం గణేష్‌గడ్డ సిద్ధివినాయక దేవాలయాన్ని దర్శించుకోని నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనం తీసుకొని ర్యాలీని ప్రారంభించారు. శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో కలిసి భారీ ర్యాలీతో ప్రచార రథంపై బయలుదేరి లకా డారం ఇస్నాపూర్ ముత్తంగి మీదుగా పటాన్‌చెరు వరకు వేలాది మంది గులాబీ సైనికుల తో పటాన్‌చెరు వరకు తరలి వచ్చారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం ఉదయం 11 గంటలకు పటాన్‌చెరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దివిజ సమక్షంలో మెదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. వీరితో పాటు ఎమ్మెల్యే జీఎంఆర్ సతిమణి గూడెం యాదమ్మ మహి పాల్‌రెడ్డి సైతం మొదటి సెట్టు నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గ ప్ర జాప్రతిని ధులు, నాయకు లు, కార్యకర్తలు, అభిమా నులు, శ్రేయో భిలాషులు భారీగా పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఎన్నికల జాతర

ప్రచారాల హోరు..ఓటర్ల బేజారు అందోల్ రాజకీయ ఎన్నికల చిత్రం

టేక్మాల్, నవంబరు 9, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో అందోల్ నియోజకవర్గంలో అభ్యర్థుల ఎన్ని 'కల' రాజకీయ జాతర సాగుతోంది. ఎన్నికల బరిలో నిలిచి న అభ్యర్థుల ప్రచారాల నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రచార రథాలు మారు మూల ప్రాంతాలను సైతం విడిచి పెట్టకుం డా తమతమ పార్టీల అభ్యర్థులను గెలిపించాలం టూ కళాబృందాలు, ఆడియో, వీడియో ప్రచార రథాలను గ్రామీణా ప్రాంతాలలో, అంగట్లో సైతం తిప్పుతూ ప్రజా ఆకర్షణ కార్యక్రమాలతో పాటు తమ ప్రభుత్వం వస్తే చేసే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి చెబుతు న్నారు. అందోల్ నియోజవర్గ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహా, బిఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్, బిజెపి అభ్యర్థి బాబుమోహన్ ప్రధాన మూడు పార్టీల్లోని అభ్య ర్థుల మధ్య పోటీ నెలకొందని చెప్పొచ్చు. అభ్యర్థులు ప్రచా ర నిమిత్తం ఆయా గ్రామాలను తిరిగేందుకుగాను ఉదయం ఇంటి నుంచి వెళ్లి ప్రచారాలు ముగించుకొని అర్ధరాత్రి వరకు తమ తమ ఇళ్లకు అభ్యర్థులు చేరుకుంటున్నారు. ఎన్నికలలతో అభ్యర్థులు సార్వత్రిక ఎన్నికల్లోనపోటీ చేస్తు న్నారో వారు తిరుగుతున్న కాలినడకలను అడగాలి. వారు ఓటర్లను ప్రదేయ పడుతున్న తీరును అడగాలి, వారే గెలిస్తే ఎం చేస్తారో వారి ఆశలను అడగాలి. ప్రతి రోజు గ్రామాల్లో ప్రచారాలు హోరు సాగుతోంది. దీంతో ఓటర్ల బేజారు పడుతున్నారు.ఉదయం ఈపార్టీలో ఉంటే సాయం త్రం ఆ పార్టీలోకి చేరే జంపింగ్ జిలానీల బేడద కాస్త అభ్యర్థులను ఇబ్బందులకు గురి చేస్తుందని అనుకుంటున్నా రు. ఇలా కలల ఎన్నికలు ఇన్ని అన్ని కావు అని చెప్పొచ్చు. ఆ పార్టీ గెలిస్తే అది చేస్తారు.. ఈ పార్టీ గెలిస్తే ఇది చేస్తారు అనే ఓటరు మహాశయుల ఆశలు వర్ణణాతీతం అని చెప్పొ చ్చు. ఏ పార్టీ గెలుస్తుందో ఏపార్టీ అధికారంలోకి వస్తుందో నవంబరు 30 తేదిన ఓట్లు వేద్దాం. డిసెంబరు 3 వరకు వేచి చూద్దాం మరి..!స

నామినేషన్ వేస్తున్న బిజెపి అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్

నామినేషన్ వేసిన బిజెపీ అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్

పటాన్‌చెరు,నవంబర్ 9,ప్రభాతవార్త: వినూత్నంగా బుల్డోజర్లతో భారీ ర్యాలీగా వచ్చి కేంద్ర మంత్రి రావు సాహెబ్ దాన్వేతో కలిసి బిజెపి పార్టీ అభ్యర్థి టి.నందీశ్వర్‌గౌడ్ నామి నేషన్ దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్ గురువారం పటాన్‌చెరు రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపి, కుటుంబసభ్యుల ఆశీర్వాదం తిసుకోని నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు, యువకులతో కలిసి భారీ ర్యాలీగా వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారి దవిజకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో కబ్జాలకు గురైన ప్రభుత్వ,నిరుపేదల భూములను గెలిచిన వెంటనే బుల్డోజర్‌లతో కూల్చివేసి, ఎవరి స్థలాలు, వారికి ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు.నియోజకవర్గ ప్రజ లు రాబోయే ఎన్నికల్లో తప్పకుండా ఆయనకు తగిన గుణపాఠం చెప్తారని నందీశ్వర్‌గౌడ్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాటా శ్రీనివాస్ గౌడ్ నామినేషన్

పటాన్‌చెరు,నవంబర్ 9,ప్రభాతవార్త: పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ నామినేషన్‌ని ఆయన సతిమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కటా సుధ శ్రీనివాస్ గౌడ్ సమ ర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నియోజ కవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను మోస్తూ, కార్యకర్తలు కష్టసుఖాల్లో అండగా నిలిచిన వ్యక్తి కాటా శ్రీనివాస్‌గౌడ్ కొనియాడారు. కచ్చితండా పార్టీ బీ ఫామ్ టికెట్ ఆయనకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.పీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ రవీందర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచి శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

నామినేషన్ వేస్తున్న కాట శ్రీనివాస్‌గౌడ్ సతిమణి కాట సుధా శ్రీనివాస్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునంధన్ రావు

దుబ్బాకను అభివృద్ధి చేసిందే బిజెపి

బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు

దుబ్బాక, నవంబర్ 9, ప్రభాతవార్త: దుబ్బాక నియోజకవర్గం గతంలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని, బిజెపి ఎమ్మెల్యేగా గెలిచాకనే కొట్లాడి నిధులు తెచ్చుకుని దుబ్బాకను అభివృద్ధి చేసుకున్నామని బిజెపి అభ్యర్థి రఘునంధన్ రావు అన్నారు. గురువారం అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తీరుగుతు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునంధన్ రావు మాట్లా డుతూ దుబ్బాక నిధులు, నియమాకాలను సిద్దిపేటకు మళ్లించిందే మంత్రి హరీష్ రావు అన్నారు. మంత్రి హరీష్ రావు చెప్పె మాటాలన్ని అబద్దపు మాటలని ఆరోపించారు. దుబ్బాక, సిద్దిపేట రెండు కండ్లని చెప్పి మంత్రి హరీష్ రావు దుబ్బాక అభివృద్ధిని ఎందుకు విస్మరించారని తెలిపారు. బై ఎలక్షన్‌లో చిట్టాపూర్ గ్రామాని దత్తత తీసుకున్న మంత్రి చిట్టాపూర్ గ్రామాన్ని ఎందుకు మరిచారని ప్రశ్నించారు. ఈ ఎలక్షన్‌లో సోలిపేట కుటుంబానికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా పైసలకు కొత్త ప్రభాకర్ రెడ్డి అమ్ముకున్నారని ఆరోపించారు. దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదిస్తే ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. నారేంద్రమోడి పాలనలో దేశం లో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు అరిగె కృష్ణ, ఎంపిటిసి బోల్లారం కనకయ్య, బిజెపి నాయకులు పోతనక దుర్గయ్య, గంబీర్‌రావు పూర్ణచందర్ రావు, మొనగారి సంతోష్, ఇరుకొటి పర్షరాం గౌడ్, నరేందర్, ఎదుగని రాజు, జబ్బురి కనకయ్య, బిజెపి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మెదక్ ఖీలాపై ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా

చిన్నశంకరంపేట,నవంబర్ 9,ప్రభాతవార్త: మెదక్ ఖీలాపై ముచ్చటగా మూడోసారి గులాబి జెండా ఎగరడం ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏకే గంగాధర్‌రావు అన్నారు. మండల పరిధిలోని కొర్పిపల్లి,అబాజీపేట, కొర్పిపల్లి తండాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మాదేవేందర్‌

అభివృద్ధి చేయని బీఆర్ఎస్ పార్టీ మనకోదు

-మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ కూతురు అనన్య చేతన్

మోత్కుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ కూతురు అనన్య చేతన్

కోట్‌పల్లి,నవంబరు 09, ప్రభాతవార్త :

వికారాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అలాంటి బీఆర్ఎస్ పార్టీకి మనకోద్దు అని అభివృద్ధి పనులు చేస్తే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ కూతురు అనన్య చేతన్ అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పి,నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, మోత్కుపల్లి మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు సురేష్, నాయకులు యూత్ ప్రధాన కార్యదర్శి తలారి బాబు, దుర్గంచెర్వు పాండు,బి,శ్రీకాంత్, పి,రాజేందర్‌రెడ్డి, ఎస్,శ్రీనివాస్‌రెడ్డి,ఎల్ నారాయణరెడ్డి,ఖాజా,సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్ అశోక్, పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతిమణి ఇంటింటా ప్రచారం

కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న సబీతా ఆనంద్

ధారూర్ నవంబరు9,ప్రభాతవార్త :

కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ సతిమణి సబిత ఆనంద్ కొరారు.మండల పరిధిలోని నాగారం గ్రామంలో జడ్పిటిసి సుజాత,ఎంపిటిసి శ్వేత నరోత్తం రెడ్డి,సినియర్ నాయకుడు రాజేందర్ రెడ్డితో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కళ్యాణ లక్ష్మి,రైతుబంధు,రైతు భీమా ,కెసిఆర్ కిట్,24 గంటల కరెంట్ ఇస్తున్న ఘనత కెసిఆకే దక్కిందన్నారు.కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,ఉమ పార్వతి,సీనియర్ నాయకుడు రాజేందర్ రెడ్డి,నరోత్తం రెడ్డి,గోపాల్ రెడ్డి,ఖుద్రత్ అలీ,ఖాసీం,వెంకటయ్య గౌడ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరిపూరంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మర్పల్లి నవంబర్ 9 ప్రభాతవార్త :

మర్పల్లి మండలంలోని సిరిపూరం గ్రామంలో గురువారం నాడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్ పాలనలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు మరోమారు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు నాయకులు వబట్టు రమేష్ ,కృష్ణరెడ్డి ,అంజిరెడ్డి నర్షిహ్మారెడ్డి, అనంతి ,బాబు,కృష్ణ ,భూపతిరెడ్డిలు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారు లన్నారు.ప్రజా సంక్షేమం,గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నా ఒకైక ప్రభుత్వం మన్నారు.మరోసారి ప్రజలు కేసిఆర్‌ను,ఆశీర్వదిస్తారని మరిన్ని సంక్షేమ పథకాలతో,ప్రజలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్షమన్నారు.ప్రభుతకవం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మీర్ఎస్‌ను గెలిపిస్తాయని అన్నారు ఈకార్యక్రమంలో పార్టీ కార్య కర్తలు తదితరులు పాల్గోన్నారు.

చెక్ పోస్టును తనిఖీ చేసిన సీఐ

చెక్ పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సీఐ అంజనేయులు

మర్పల్లి నవంబర్ 9 ప్రభాతవార్త :

మర్పల్లి మండలంలోని కోంశట్టిపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును సీఐ అంజనేయులు, మర్పల్లి ఎస్ఐ శ్రీధర్‌రెడ్డిలు, గురువారం నాడు పరిశీలించారు వాహానాల తనిఖి రిజిస్టర్‌ను పరిశీలించారు.వహనాలను తనిఖి చేశారు.సీఐ అంజనేయులు మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని తనిఖి చేయాలని పోలీసులను ఆదేశించారు.అక్రమ డబ్బు,అక్రమ మద్యం,తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు చెక్ పోస్టుల వద్దనే కాకుండా రాత్రి సమయంలో చెక్ పోస్టులు లేని దారుల్లో, తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు.

బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య నామినేషన్ కార్యక్రమానికి తరలిన నేతలు

శంకర్‌పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:

చేవెళ్ల నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య నామినేషన్ కార్యక్రమానికి శంకర్‌పల్లి మండలం జన్వాడ గ్రామం నుంచి సర్పంచ్ లలిత నరసింహా ఆధ్వర్యంలో గురువారం భారీ ఎత్తున తరలి వెళ్లారు. యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పేర్కొన్నారు.

బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య నామినేషన్ కార్యక్రమానికి తరలిన బిఆర్ఎస్ నేతలు

రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ చేసిన కెసిఆర్

-ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి ప్రసాద్ కుమార్

తొరుమామిడి ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి ప్రసాద్ కుమార్

బంట్వారం,నవంబరు 09, ప్రభాతవార్త;

గత పదియేండ్ల నుండి బంగారు తెలంగాణ అని చెప్పి, తాగుబోతుల తెలంగాణగా మార్చిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ విమర్శించారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని తొరుమామిడి బొపునారం,సుల్తాన్‌పూర్, యాచారం తదితర గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పదేళ్ల న ండి కేసిఆర్ తన కుటుంబ సభ్యులు అందరూ కలిసి వేల కోట్ల దోచేశారని చెప్పారు. బంగారు తెలంగాణ అంటూ ప్రజలను నమ్మించి వీది వీదికి బెల్ట్ షాపులు పెట్టి తాగుబోతుల తెలంగాణగా మార్చారన్నారు..రూ. 5లక్ష ల కోట్ల అప్పులు చేసి, రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని వ్యాఖ్యానించారు. త్వరలో తమ ప్రభుత్వం రాబోతుందని రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ప్రతి నిరుపేదలను గుర్తించి, వారికి సంక్షేమ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో పదేళ్ల న ండి ప్రజలను వంచించి మోసం చేసి, ఇచ్చిన హామీలను అమలు పరచని కెసిఆర్ కుటుంబాన్ని గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన చేతి గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పి.వెంకటేశం జిల్లా స్థాయి నాయకులు రత్నారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచెంద్రరెడ్డి, స్థానిక నాయకులు ఎంపీపీ ప్రభాకర్, జెడ్పిటిసి సంతోష, అలం పల్లి శ్రీనివాస్, పంది వెంకటయ్య, రంగారెడ్డి, మున్నాభాయ్, వీరేశం, నూర్జం పల్లి రవీందర్ రెడ్డి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు : ఎంపి రంజిత్‌రెడ్డి

రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన రోహిత్‌రెడ్డి

- రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన రోహిత్‌రెడ్డి
- తాండూరులో బీఆర్ఎస్ పార్టీ భారీ ర్యాలీ

తాండూరు, నవంబరు 9, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో హ్యాట్రిక్ సీఎం కేసీఆరే అని, తాండూరులో కూడా రోహిత్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. గురువారం తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి తాండూరు ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావుకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ హవా కొనసాగుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టనున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తిగా అవగాహన ఏర్పడిందని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పక్కా గెలుస్తారని.. తాండూరులో రోహిత్‌రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరని అన్నారు. మరోవైపు రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు ప్రాంత ప్రజలకు నేను చేసిన అభివృద్ధిని చూసి అడుగడుగునా భ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తాండూరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం తనపై ఉందన్నారు. తాండూరు బిడ్డగా.. లోకల్ అభ్యర్థిగా మరో సారి గెలిచేది నేనే అని ధీమా వ్యక్తం చేశారు.

తాండూరులో భార్యీ రాలీ.. అడుగడుగునా ప్రజల నీరాజనం..

తాండూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజా ఆశీర్వాదంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి గురువారం తన రెండో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసేందకు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అబేద్కర్ చౌక్ నుండి ప్రారంభించిన ర్యాలీ ఇందిరాచౌక్‌మీదుగా మల్లప్ప మడిగ, శివాజీచౌక్ నుండి విజయవిద్యాలయ రోడ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ రోజు జరుగుతున్నది నామినేషన్ ర్యాలీగా లేదని.. విజయోత్సవ ర్యాలీగా కనిపిస్తుందని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో తాండూరు బిడ్డకు. ముక్కు మొహం తెలియని ఓ పరాయి వ్యక్తికి మద్య జరుగుతున్నాయన్నారు. తాండూరు ప్రజల సంక్షేమం కోసం గత ఐదేళ్లుగా సేవకుడిగా పనిచేసిన తనకు ప్రజల ఆశీర్వాదం ఉందని.. అందుకే ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చారని అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం వచ్చిన పరాయి వ్యక్తులను రవజలు తరిమికొట్టాలని.. మరోసారి తాండూరు బిడ్డగా నన్ను గెలిపించి ఆశీర్వదించాలని కొరారు.

అభివృద్ధికి అడ్డుపడే ఆనంద్ వద్దు..

-చైర్మన్ పదవి పైసలిచ్చి కొనుక్కున్నా..
-కొనుక్కున్న పదవిపై ఆనంద్ అజామాయిషీ ఏంటి..?
-మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల

ఎన్నికల ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న మున్సివల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల

వికారాబాద్,నవంబర్ 09, ప్రభాతవార్త:

అభివృద్ధికి అడ్డుపడే ఎమ్మెల్యే అనంద్ మనకు వద్దు అని, అభివృద్ధి చేసే ప్రసాద్ కుమార్‌ను గెలిపించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు గుడుపల్లి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మంజుల మాట్లాడుతూ, చైర్‌పర్సన్ పదవి తనకు ఊరుకే రాలేదని, ఎమ్మెల్యే ఆనంద్ వద్ద బేరసారాలు ఆడి కొనుక్కోవడం జరిగిందని అన్నారు. కొనుక్కున్న చైర్మన్ సీటుపై ఎమ్మెల్యే ఆనంద్ అజామాయిషీ చేయడం ఏమిటని ఆనంద్‌పై ఘాటుగా వ్యాఖ్యానించారు. మార్కెట్లో ఏ వస్తువు కొనుగోలు చేస్తే.. కొన్నవారికే పూర్తి హక్కు ఉంటుందని, తాను చైర్మన్ పదవి కొనుగోలు చేసినా..అజామాయిషీ మాత్రం ఎమ్మెల్యే ఆనంద్ చేసేవారని మండిపడ్డారు. తాను చైర్‌పర్సన్ అయినందున..పార్టీల కతీతంగా నిధులు కెటాయించాల్సి వస్తే, కాంగ్రెస్ కౌన్సిలర్ ఉన్న వార్డులలో నిధులు కెటాయించవద్దని ఎమ్మెల్యే ఆనంద్ చెప్పే వారని, ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ఆమె ప్రశ్నించారు. మున్సిపల్ అభివృద్ధిని అడుగడుగున అడ్డుకున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు వికారాబాద్ పట్టణ ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని, అమూల్యమైన ఓటును కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ కు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. మహిళా చైర్ పర్సన్‌గా పట్టణ ప్రజలు అవకాశం ఇస్తే...ఎమ్మెల్యే ఆనంద్ అహంకారపూరితంగా వ్యవహరించి ఎన్నో అవమానాలకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వికారాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేద్దామంటే అడుగడుగునా అడ్డుపడ్డారని, అలాంటి వ్యక్తిని మరోసారి గెలిపించుకుంటే అభివృద్ధి కుంటు పడుతుందని తెలిపారు. త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి ప్రజానాయకుడి గా పేరొందిన గడ్డం ప్రసాద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్‌కుమార్, కౌన్సిలర్ మురళి, దేవి, మాజీ జెడ్పిటిసి ముత్తాహర్‌షరీఫ్, నాయకులు రెడ్యానాయక్, మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం చేసిన రేవంత్‌రెడ్డిని ఓడించాలి

-గిరిజన విద్యార్థిసంఘం జాతీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్ పిలుపు

పూడూరు వ్యవసాయక్షేత్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన విద్యార్థిసంఘం జాతీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్,నాగేందర్‌గౌడ్ తదితరులు

పూడూరు. నవంబర్ 9, ప్రభాతవార్త :

లంబాడీలు సారకు,నోట్లకు అమ్ముడు పోయటోళ్లని తప్పుడు ప్రచారం చేసిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఓడించి రాష్ట్రంనుండి తరిమి కొట్టాలని గిరిజన విద్యార్థిసంఘం జాతీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్ పిలుపునిచ్చారు. గురువారం పూడూరు మండల కేంద్రం సమీపంలోని వ్యవసాయక్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి,పరిగి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జీ నాగేందర్‌గౌడ్,ఎంపిపి మల్లేశంతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షలమంది లంబాడీల ఆత్మగౌరవాన్ని కాపాడింది కెసిఆర్ అని,తండాల్లో మౌలిక వసతులతోపాటు నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమని వివరించారు.ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ లంబాడీల అభివృద్ధికోసం ఏనాడూ పనిచేయలేదని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటుకోసం ఉద్యమంలో పాల్గొన్న తాము రాష్ట్ర అవతరణ అనంతరం తమ హక్కులను కొన్నింటిని సాధించుకున్నామని,మిగతావి ఎన్నికల అనంతరం నెరవేర్చేందుకు సిఎం దగ్గర హామీ తీసుకున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో 60అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు మిగతావాటిలోకూడా తమజాతి ఓట్లకు ప్రాధాన్యత ఉంటుందని ఈ ఎన్నికల్లో గంపగుత్తగా ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్‌రెడ్డితోపాటు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ని గెలిపించాలని పిలుపు నిచ్చారు.గిరిజన విద్యార్థి రాష్ట్ర అద్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ గిరిజనులకోసం బిఆర్ఎస్‌పార్టీ 7 అసెంబ్లీ సీట్లను కేటాయిస్తే కాంగ్రెస్ 4సీట్లతోనే సరిపెట్టిందని వివరించారు.పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చింది కెసిఆర్‌అని,జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటుచేసి గిరిజన బిడ్డల ఉన్నత చదువులకు దోహదపడింది బిఆర్ఎస్‌అని పేర్కొన్నారు. తాండాల్లో తాగు, సాగునీటితోపాటు కళ్యాణలక్ష్మి,రైతుబంధు,రైతుభీమా,తదితర సక్షేమ పథకాలు గిరిజనులకు అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటి మాజీ అద్యక్షుడు అజారుద్దీన్,గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు లోకేష్ నాయక్,అరుణ్‌నాయక్,రోహిత్ నాయక్,సుధీర్ చక్రవర్తి,బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఎం రాంచెంద్రారెడ్డి,రయీస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

- కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి

తాండూరు, నవంబరు 9, ప్రభాతవార్త : విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానాకి కృషి చేస్తానని తాండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులను మనోహార్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగ మనోహార్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్ డబ్బులు వచ్చేలా.. ఆరోగ్య కార్డుల ద్వార సత్వర వైద్యం అందేలా తన వంతు ప్రయత్నిస్తానని తెలిపారు. తాండూరు ప్రాంతంలో ఒక్క సారి తనకు అవకాశం కల్పించాని, అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మనోహార్‌రెడ్డి.

కొడంగల్‌లో ఐదు నామినేషన్‌లు దాఖలు

ఆర్ఓకు నామినేషన్ పత్రాలు అందిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి

కొడంగల్,నవంబర్ 9ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియలో భాగంగా ఐదు నామినేషన్‌లు రావడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి,అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. గురువారం నామినేషన్‌లు దాఖలు చేసిన వారిలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పట్నం నరేందర్‌రెడ్డి తరపున మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌రావు ఒ సెట్ నామినేషన్ దాఖలు చేయగా అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి వెళ్ళి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మరోసెట్ నామినేషన్ దాఖలు చేశారు.అలాగే ధర్మ సమాజ్ పార్టీ నుంచి క్రిష్ణానాయక్,బహుజన ముక్తి పార్టీ తరపున రాథోడ్ సూర్యానాయక్,తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ తరపున రామకోట్రికె నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన మనోహార్‌రెడ్డి

నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్న మనోహార్‌రెడ్డి.

తాండూరు, నవంబరు 9, ప్రభాతవార్త : తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి గురువారం తన రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. తాండూరు ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం మనోహార్‌రెడ్డి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి ఎం.శ్రీనివాస్‌కు అందజేశారు. మనోహార్‌రెడ్డి వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జెడ్పిటీసీ ధారా సింగ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సంపత్‌కుమార్, సోమశేఖర్ ఉన్నారు.

రామ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికిన కలెక్టర్ భారతి హోలికేరి

కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ భారతిహోలికేరి, అదపు కలెక్టర్ ప్రతిమసింగ్.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, నవంబర్ 9(ప్రభాతవార్త) : రంగారెడ్డి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులను భారత ఎన్నికల కమీషన్, రంగారెడ్డి జిల్లాకు నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలికేరి తెలిపారు. గురువారం జిల్లాకు చేరుకున్న 49 ఎల్బీనగర్, 50 మహేశ్వరం నియోజకవర్గాలకు సంబందించి సాధారణ పరిశీలకులు రామ్ కుమార్‌కు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలికేరి అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్‌తో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందకు జిల్లాలో చేపడుతున్న కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

తలకొండపల్లి నవంబరు9,ప్రభాతవార్త :

బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు.గురువారం ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్,గ్రామ కమిటీ అధ్యక్షుడు ముక్తాల జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి చెందిన కాంగ్రెస్ ,బిజెపి పార్టీల నాయకులు ,యువకులు 80 మంది ఎమ్మెల్యే , జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,ఎఎంసి చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈసారి కూడా రాష్ట్రంలో,కల్వకుర్తిలో బీఆర్ఎస్ జెండా గెలువడం ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు,కటికల శేఖర్ యాదవ్,శ్యాంసుందర్ రెడ్డి,యాదవ సంఘం అధ్యక్షుడు నిధురం యాదయ్య,ఉపాధ్యక్షులు చెన్నయ్య,గణేష్,యూత్ అధ్యక్షుడు అశోక్,గోదా నరసింహా గౌడ్,వనం నర్సింహా,పాలాది రామయ్య,అయ్యన్న,మంకల్ యాదయ్య,మంద రమేష్,సొదం రమేష్,రామకొండ,లక్ష్మణ కొండ,శంకర్,బ్రెండ్ల కృష్ణ, మల్లయ్య,కురుమయ్య,నిదురం శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి పూజలు



శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్,నవంబర్ 9ప్రభాతవార్త

కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి దంపతులు స్థానిక శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అసెంబ్లీ ఎన్నికల్లో భగాంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు ఆయన తన సతీమణి,పార్టీ నాయకులతో కలిసి శ్రీవారి ఆలయంలో ప్రతే క పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి పాదాల ముందు పార్టీ అదిష్టానం అందించిన బీఫాం,నామినేషన్ పత్రాలను ఉంచి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు ఆశీర్వదించిన అనంతరం సోదరుడు మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.కాగా నరేంద ర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా గిరిజన మహిళల నృత్యాలు,ఒగ్గు కళాకారుల నృత్యాలతో హోరెత్తించారు.

నేడు నామినేషన్ వేయనున్న మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం, నవంబర్ 9 (ప్రభాతవార్త) : నేడు మంత్ర

సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రజాప్రతినిధులు

రాజకీయ లబ్ధి కోసమే బిజెపి బిసి నినాదం

-ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం

మర్కుక్, నవంబర్ 9 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధియే ధ్యేయంగా సిఎం కెసిఆర్ పనిచేశారని, బిజెపి రాజకీయ లబ్ధి కోసమే బిసి నినాదంతో ప్రజలను మోసం చేస్తూ కులాల చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు ఆరోపించారు. మండల పరిధిలోని ఇప్పలగూడెంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి చేశారని తెలిపారు. ఆయన గజ్వేల్ నుండి భారీ మెజార్టీతో విజయం సాధించి మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి పార్టీని బిసిలు సైతం నమ్మబోరని, బిసిలు అందరూ బిఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు ప్రసన్నసుధాకర్‌రెడ్డి, అచ్చంగారి భాస్కర్, బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, మాజీ ఎంపిటిసి రాజేశ్‌గౌడ్, సీనియర్ నాయకులు పిట్ల సత్యనారాయణ, యూత్ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు రాందాస్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, ప్రవీణ్‌చారి, నాయకులు అంజిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ధర్మారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాంరెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు న్యాయం

బిఆర్ఎస్‌లో చేరిన వారితో కలిసి మాట్లాడుతున్న జహంగీర్

ములుగు, నవంబర్ 9 (ప్రభాతవార్త): బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అనినన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన కార్యకర్త లు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ములుగు మండల పార్టీ అధ్య క్షుడు జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములునాయక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు యంజాల ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి జహంగీర్, బట్టు అంజిరెడ్డిలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి పోటీ చేస్తున్న సిఎం కెసిఆర్‌ను లక్షకు పైగా మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు తెలియజే యాలని కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరందుకున్న బిజెపి ప్రచారం

కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బిజెపి నాయకులు

మర్కుక్, నవంబర్ 9 (ప్రభాతవార్త): మండల పరిధిలోని మర్కుక్‌లో గురువారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ కమలం గుర్తుకు ఓటువేసి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం బిజెపి నాయకులు, మాజీ జెడ్‌పిటిసి సింగం సత్తయ్య, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, స్థానిక ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రాంరెడ్డిలు మాట్లాడుతూ గజ్వేల్‌లో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిజెపితోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని, రాష్ట్రంలో బిసి ముఖ్యమంత్రి బిజెపితోనే సాధ్యమని, ప్రజలందరూ కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాశిరెడ్డి పల్లి సర్పంచ్ స్వరూప మల్లేశం, బిజెపి నాయకులు పత్తి మహేష్, మండల ఉపాధ్యక్షుడు సింగ్, అంజిరెడ్డి, దామరకుంట మాజీ ఎంపిటిసి నర్సింలు, సత్యం, ఏగొండ, కొమురయ్య, డాక్టర్ సత్యనారాయణ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

వర్గల్, నవంబర్ 9 (ప్రభాతవార్త): బైక్ అదుపుతప్పి ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన వర్గల్ మండలం సింగాయపల్లి సమీపంలో చోటుచేసుకుంది. గౌరారం ఎస్ఐ విజయభాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం గజ్వేల్ పట్టణానికి చెందిన అబ్దుల్ సాజిద్(32) ఈనెల 4వ తేదీన హైద్రాబాద్‌లోని మలక్‌పేటలో వారి బంధువు అబ్రహీంఖాన్ ఇంటికి దావత్ నిమిత్తం వెళ్ళాడు. ఆరోజు అక్కడే ఉండి 5వ తేదీ తెల్లవారుజామున టిఎస్15 ఈకె7720 నెంబర్ గల హోండా షైన్ ద్విచక్ర వాహనంపై తిరిగి గజ్వేల్‌కు వస్తున్నాడు. ఈ క్రమంలో వర్గల్ మండలం సింగాయపల్లి శివారులోకి చేరుకోగానే బైక్ అదుపుతప్పడంతో రోడ్డుకు ఎడమవైపు చెట్ల పొదల్లో పడ్డాడు. దీంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గౌరారం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సాజిద్‌ను చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వైద్యులు ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుప త్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెం దినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి

-టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు నేతి శంకర్

జగదేవ్‌పూర్, నవంబర్ 9 (ప్రభాతవార్త):

సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జగదేవ్‌పూర్ మండల టిపిటిఎఫ్ అధ్యక్షుడు నేతి శంకర్ అన్నారు. గురువారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో టిపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను, డిఏలను వెంటనే విడుదల చేయాలని, మధ్యలో ఆగిపోయిన ఉపాధ్యాయుల బదిలీలను కేవియెట్ దాఖలుచేసి బదిలీలు నిర్వహించాలన్నారు. బదిలీ ఉత్తర్వులు పొంది రిలీవ్ కాని ఉపాధ్యాయులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉదయభాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మండల ప్రధాన కార్యదర్శి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

హత్నూర, నవంబరు 9, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి పార్టీ నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని తెల్లరాళ్ల తండా, దేవునిగుట్ట తండా, సిరిపుర ఎల్వా గుట్ట తండా, గోవిందరాజ్ పల్ల, హత్నూర, పన్యాల, గోవింద్‌రాజ్ పల్లి, చిక్ మద్దూర్, బడంపేట, నవాబ్‌పేట్ తదితర గ్రామాల్లో రాజిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహస్తూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేసే 6 గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సిరిపురం ఎంపిటి సభ్యురాలు లక్ష్మీ భీంల నాయక్ తన అనుచరులు వార్డు తెల్లరాళ్ల తండా వార్డు సభ్యులు రాజు నాయక్, కో-ఆప్షన్ సభ్యులు సికందర్ నాయక్, సుమన్, కే నరేష్, దంజ్య నాయక్, మోహన్ నాయక్ తదితర 5 మందలో రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా రాజిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎంఏ హకీమ్, కిష్టయ్య, కొన్యాల వెంకటేశం, శశిధర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ అలీ, భిక్షపతి గౌడ్, ఆసిఫ్, శివరాజన, మహిపాల్‌రెడ్డి, అల్లాఫ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యఓఉలు వరిగుంతమ్ కృష్ణ, మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేతకి ఆలయాన్ని దర్శించుకున్న బిఎస్‌పి అభ్యర్థి

ఆలయంలో జంగం గోపి ప్రత్యేక పూజలు

కేతకి ఆలయ ఆవరణలో ప్రచారం చేస్తున్న బిఎస్‌పి అభ్యర్థి జంగం గోపి

ఝరాసంగం, నవంబరు 9, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువుండి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం బిఎస్‌పి అభ్యర్థి జంగం గోపి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణ నుంచి ఎన్నికల ప్రచారాన్ని జంగం గోపి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మేదపల్లి, ఈదులపల్లి, దేవరంపల్లి, బొప్పన్‌పల్లి నాయకులు మైనోద్దిన్, తతోఫిక్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెటల్‌కుంటలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం

మెటల్‌కుంటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

న్యాల్‌కల్, నవంబరు 9, ప్రభాతవార్త: మండలంలోని మెటల్‌కుంట గ్రామంలో గురువారం బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, మాజీ అధ్యక్షులు ఎల్‌చెల్ నర్సింహారెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు గౌసోద్దిన్, గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు పీటర్ రాజు, నాయకులు పాండురాంగారెడ్డి, దేశెట్టి, పాండురంగారావు పాటిల్, బస్వరాజ్ పాటిల్, రాజు పాటిల్, రాజేందర్‌రెడ్డి, రత్నం, ప్రవీణ్, షరీఫ్, సంజీవ్, షఫీ, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

ములమల్లన్న ఆలయంలో మాజీ కార్పొరేటర్ పూజలు

ములమల్లన్న స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ అంజయ్య

రామచంద్రాపురం, నవంబరు 9, ప్రభాతవార్త: పటాన్‌చెరు బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య ముల మల్లన్న స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గత ఎన్నికల సందర్భంలో సైతం ఆలయంలో పూజలు నిర్వహించిన నామినేషన్ వేయడంతో విజయం సాధించారని, అందుకు ఈ మారు సైతం ఆలయంలో కుర్మ సంఘం సభ్యులతో పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తొంట అంజయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో తొంట నర్సింహా, ముతనయం, ఐలపురం ఐలేష్, శ్రావణ, కృష్ణకాంత్, రవి, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి

నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాశ్‌రెడ్డి

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 9, ప్రభాతవార్త: సంగారెడ్డి శాసన సభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరఫున గురువారం కాంగ్రెస్ అభ్యర్థి తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి జగ్గారెడ్డి నామినేషన్ పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కౌన్సిలర్ షఫీ, హఫీజ, సోమేశ్వర్, కొబ్బే కొమ్ము రవి తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ నామినేషన్‌కు తరలిన జగదేవ్‌పూర్ మండల నేతలు

జగదేవ్‌పూర్, నవంబర్ 9 (ప్రభాతవార్త):

నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్‌లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గురువారం నామినేషన్ వేసిన సందర్భంగా జగదేవ్‌పూర్ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్ళారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ మాట్లాడుతూ దేశంలోనే గజ్వేల్ నియోజకవర్గాన్ని నెంబర్-1గా తీర్చిదిద్ది అభివృద్ధిలో నాలుగు దశాబ్దాల ముందుకు తీసుకెళ్ళిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. అలాంటి నాయకునికి మళ్ళీ ఓట్లు వేసి గెలిపించుకొని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, కొండపోచమ్మ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మాసూరి కావ్య దర్గయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు యాదవరెడ్డి, శ్రీపతి రాజేశ్వరి రవి, ఆత్మ కమిటీ డైరెక్టర్ అన్నెబోయిన లక్ష్మణ్, బిఆర్ఎస్ మండల బిసిసెల్ ఉపాధ్యక్షుడు కదుర్ల ఆంజనేయులు, రైతు విభాగం ఉపాధ్యక్షుడు జంబుల దేశాయ్‌రెడ్డి, నాయకులు బరిగె భిక్షపతి, రాములు, ఈదులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌కు తరలివెళ్తున్న జగదేవ్‌పూర్ మండల బిఆర్ఎస్ నేతలు

నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్న అభ్యర్థి

హుస్నాబాద్‌లో ఆరు నామినేషన్లు దాఖలు

ఎన్నికల అధికారి బెన్‌షాలోమ్

హుస్నాబాద్‌టౌన్,నవంబరు9,ప్రభాతవార్త : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ శాసనసభ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు గురువారం ఆరు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి,ఆర్డీవో బెన్‌షాలోమ్ తెలిపారు.ముందుగా ఇండియా ప్రజా బంధు పార్టీకి చెందిన బోత నాగభూషణంతో పాటుపీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి సుంకరి వెంకటస్వామి, స్వతంత్ర అభ్యర్థులుగా అయిలేని మల్లిఖార్జునరెడ్డి,కామాద్రి మురళి,పచ్చిమట్ల రవిందర్‌గౌడ్,మంద నగేష్‌లు నామినేషన్ పత్రాలు దాఖాలు చేసినట్లు ఆయన తెలిపారు.

బిఆర్ఎస్ గెలుపు చారిత్రాత్మక అవసరం

మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు

మాట్లాడుతున్న మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు

హుస్నాబాద్,నవంబరు9,ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు చారిత్రాత్మక అవసరం అని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు అన్నారు.గురువారం రోజున అక్కన్నపేట మండలం రామవరం,కట్కూర్ గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ నీళ్లు,నిధులు,నియామకాల విషయంలో జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమాలు నడిపి ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామని,దేశంలో ఇతర రాష్ట్రాలలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్ర ప్రజలకు అందుతున్నాయన్నారు.గడిచిన పదేళ్లలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అభివృద్ధి పథంలోకి తీసుకెల్లారని ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలన్నారు. గ్రామాలలో కొంత మంది బిఆర్ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని దానిని తిప్పికొట్టాల్సిన బాద్యత ప్రతీ కార్యకర్తపై ఉందన్నారు.ప్రతీ కార్యకర్త సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరికి వివరించి సతీష్‌కుమార్‌ను మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమాలలో పార్టీ అక్కన్నపేట జడ్పిటిసి భూక్యమంగ శ్రీనివాస్,ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్, నేషనల్ కోఆపరేటీవ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి,ఆ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు,ఎంపిటిసి లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

24గంటలు కరెంటు ఇచ్చే బీఆర్ఎస్సే ముద్దు...3 గంటలిచ్చే కాంగ్రెస్ వద్దు

చేర్యాల మండలంలో ఇంటింటా ప్రచారంలో పల్లా

కడవేర్గు ప్రచారంలో పల్లారాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల,నవంబర్ 9, ప్రభాతవార్త : వ్యవసాయానికి 24గంటలు కరెంటు అందించే బీఆర్ఎస్ పార్టీ కావాల్నా లేక 3గంటలు అందించే కాంగ్రెస్ పార్టీ కావాల్నానని జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముస్త్యాల, కడవేర్గు, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, నాగపురి, శభాష్‌గూడెం గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కావలసింది లోకల్ నాన్‌లోకల్ కాదు అభివృద్ధి చేయడంలో ఎవరు ముందుటారో ప్రజలే చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈ ప్రాంతంలో అనేక మంది మిత్రులు ఉన్నారని ఈ ప్రాంతానికి కావలసినన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రతి గ్రామంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్, బీజేపి వాళ్ళు ఎలక్షన్లు వచ్చినప్పుడే వస్తారు వారిని నమ్మి మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ వస్తే సంక్షేమం, కాంగ్రేస్ వస్తే అంధకారం దీనిని ప్రజలు దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్‌ను గెలిపించుకుని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ చీఫ్‌విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, ఆఫ్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, ఏకానందం, మేర్గు శ్రీనివాస్, జింకల పర్వతాలు, మండలాధ్యక్షుడు అనంతుల మల్లేశం, మంగోలు చంటి, శివగారి అంజయ్య, కొంగరి గిరిధర్, కోతి దాసు, బోయిని రాజు, తాటికొండ సదానందం,తాండ్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు ప్రచారాన్ని ప్రారంభించిన బిజెపి

ములుగులో ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

ములుగు, నవంబర్ 9 (ప్రభాతవార్త): గజ్వేల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న ఈటల రాజేందర్‌కు మద్దతుగా గురువారం మండలకేంద్రమైన ములుగులో మండల పార్టీ అధ్యక్షుడు పల్లె రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కట్టాపాధ్యాయ లక్ష్మి, జిల్లా ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. నరపజల నుండి బిసి బిడ్డ అయిన ఈటల రాజేందర్‌కు మద్దతుగా భారీ స్పందన వస్తుందని అన్నారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు ఇవ్వాల్సిన రెండు పడక గదుల ఇళ్ళను పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చి ఇల్లులేని నిరుపేదలను మోసం చేసినట్లు బాధితులు పేర్కొంటున్నట్లు తలెఇపారు. ఎన్నో సంవత్సరాలుగా భూమిపై ఆధారపడి బతుకుతున్న మా కుటుంబాల పొట్టకొట్టి నామమాత్రం డబ్బులు ఇచ్చి బలవంతంగా గుంజుకొని బడా బాబులకు కట్టబెట్టి మమ్మల్ని బజారుపాలు చేసిండని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు అన్నబోయిన యాదగిరి, అచ్యుతరావు, మండల యువ మోర్చా అధ్యక్షుడు స్వామి, నాయకులు భాస్కర్, కృష్ణ, సతీష్, వెంకటేష్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కొండపాక, నవంబర్ 9, ప్రభాతవార్త వ్యక్తిగత కారణాలతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొండపాక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు. కొండపాక గ్రామానికి చెందిన కంకనాల మహేష్ గురువారం డబుల్ బెడ్ రూంలల్లో ఎవరులేని సమయంలో తన ఇంట్లో ప్యానుకు ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతికి గల కారణాలు తెలియల్సి ఉంది. కాగా కుకునూరుపల్లి ఎస్సై పుష్పరాజ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మహేష్ తండ్రి పోచయ్య లకుడారం గ్రామం నుండి గతంలో బతుకు దేరువు కోసం కొండపాకకు వలస వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు.



మల్లెపల్లిలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

మల్లెపల్లిలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

కొండాపూర్, నవంబరు 9, ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో గురువారం బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌కు మద్దతు పలకాలని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, ఇంకా అభివృద్ధి సాధించేందుకు మరో మారు బిఆర్ఎస్‌కు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని విఠల్ ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, జడ్పీటిసి పద్మావతి పాండురంగం, గ్రామ సర్పంచ్ శివలీల జగదీష్, ఉప సర్పంచ్ రామప్ప, ఎంపిటిసి రాందాస్, సొసైటీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గజ్వేల్‌కు తరలివెళ్ళిన బిఆర్ఎస్ శ్రేణులు

మర్కుక్, నవంబర్ 9 (ప్రభాతవార్త):

గజ్వేల్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిఎం కెసిఆర్ గురువారం నామినేషన్ వేసిన సందర్భంగా మండల పరిధిలోని గణేష్‌పల్లి సర్పంచ్ మంజుల శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామం నుండి బిఆర్ఎస్ శ్రేణులు ద్విచక్ర వాహనాలపై గజ్వేల్‌కు పెద్దఎత్తున తరలివెళ్ళారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యేగా సిఎం కెసిఆర్ మూడోసారి భారీ మెజార్టీతో గెలుపొంది హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆయన నామినేషన్ సందర్భంగా గ్రామం నుండి పెద్దఎత్తున తరలివెళ్ళడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ మహేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, నాయకులు శ్రీనివాస్, రామరాజు, భీమ్‌రాజ్, నర్సింలు, సత్యనారాయణ, కనకయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష పార్టీలు తట్టా బుట్టా సదురుకొని పోవాల్సిందే

-మండల ఎన్నికల ఇన్‌ఛార్జి డాక్టర్ పెరియాల రవీందర్‌రావు

బైక్‌లపై ర్యాలీగా గజ్వేల్‌కు తరలివెళ్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

ములుగు, నవంబర్ 9 (ప్రభాతవార్త): ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రావని, తట్టా బుట్టా సదురుకొని పోవాల్సిందేనని ములుగు మండల ఎన్నికల ఇన్‌ఛార్జి డాక్టర్ పెరియా రవీందర్‌రావు అన్నారు. గురువారం గజ్వేల్‌లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కెసిఆర్ నామినేషన్ వేసిన సందర్భంగ

చిరుత పులి దాడిలో దూడ మృతి

నారాయణఖేడ్, సిర్గాపూర్, నవంబర్ 9 ప్రబాతవార్త:మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో చిరుత పులి దాడిలో దూడ మృతి చెందింది. సిర్గాపూర్ గ్రామానికి చెందిన ఏసు అనే రైతు గ్రామ పక్కనే రేకుల షెడ్డును నిర్మించాడు. రోజు మాదిరిగానే తన పశువుల పాకలో పశువులను ఉంచేవాడు. గురువారం రాత్రి వర్షం కురియడంతో ఆయన తన ఇంటికి రాత్రికి వచ్చాడు. ఉదయం పోలంలో ఉన్న షెడ్డు వద్దకు వెళ్లి చూడగా బర్రెలపై చిరుత పులి దాడి చేయడంతో అందులో ఒక దూడ మృతి చెందిందన్నారు. చనిపోయిన దూడను చూసి ఆయన తీవ్ర ఆందోళనకు గుర య్యాడు జరిగిన సమాచారాన్ని గ్రామ సర్పంచ్ దత్తుకు సమాచారం అందించాడు. సర్పంచ్ పాల్గొన్నారు.

ఖేడ్‌లో బిజేపీ జెండా ఎగరడం ఖాయం

బిజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంగప్ప

బిజేపీపార్టీ తరపున నామినేషన్ సమర్పిస్తున్న జనవాడే సంగప్ప

నారాయణఖేడ్, నవంబర్ 9 ప్రభాతవార్త: ఖేడ్‌లో తనకు ఒక సారి అవకాశం ఇచ్చి గెలిపించాలని నారాయణఖేడ్ బిజేపీ పార్టీ అభ్యర్థి జనవాడే సంగప్ప అన్నారు. గురువారం నారాయణఖేడ్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్. వెంకటేష్‌కు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అనంతరం శివాజీచౌక్, బసవేశ్వరచౌక్ రాజీవ్‌గాంధీ చౌరస్తా మీదు గా బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భజ భజంత్రీలతో ఊరేగింపుగా వచ్చి నామినేషన్ దాఖలు చేశా రు. ఔరద్ ఎమ్మెల్యే ప్రభుచౌహన్,సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.విజయపాల్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరిన దృశ్యం

నారాయణఖేడ్, నవంబర్ 9 ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివద్ధిని చూసి సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజలంపాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు పది కుటుంబాలకు చెందిన కార్యకర్తలు, వారి అనుచరులు వంద మంది వరకు బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్‌రావు, అరుణ్‌రాజ్, యాదవరావు, ఎంపీటీసీ లక్ష్మి వంగ్దాల్, శివరాం, కృష్ణమూర్తి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు అంజాగౌడ్, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బిజెపిల నుండి బిఆర్ఎస్‌లో చేరిక

బిఆర్ఎస్ పార్టీలో చేరిన పలుగుగడ్డ బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు

జగదేవ్‌పూర్, నవంబర్ 9 (ప్రభాతవార్త):
జగదేవ్‌పూర్ మండల పరిధిలోని పలుగుగడ్డ గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు 13 మంది గురువారం గ్రామ సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరి రవి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి సర్పంచ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో నర్ర కరుణాకర్, తన్నీరు అంజి, అజయ్, నితిన్, అనిల్, నవీన్, హరిబాబు, సాయి, స్వామి, శ్రీకాంత్, గణేష్, కృష్ణ, హరిప్రసాద్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పిట్టల అంజయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు చెక్కల కృష్ణ, గ్రామ కో-ఆప్షన్ సభ్యుడు గువ్వ రమేష్, నర్సింలు, మల్లయ్య, నరేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

కొండపాక, నవంబర్ 9, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనం రోడ్డు ప్రక్కన ఉన్న హద్దు రాయిని ఢీ కొని రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన రాజీవ్ రహదారి పై తిమ్మారెడ్డిపల్లి శివారులో గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి కొండపాక గ్రామానికి చెందిన ఎర్పుల నర్సయ్య, గజ్జే నర్సయ్యలు ద్విచక్ర వాహనం పై ఉదయం గజ్వేల్‌లో కేసీఆర్ నామినేషన్ వేసే కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా తిమ్మారెడ్డిపల్లి కొండపాక రోడ్డు వద్దకు రాగానే ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం హద్దు రాయిని బలంగా ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైనాయి. తీవ్ర గాయాలైన వారిని టోల్ గేట్ అంబులైన్స్‌లో చికిత్స కోసం తరలించారు. విషయం తెలుసుకున్న భాతర జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రుల కుటుంబలను పరామర్శించి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలను ఆర్థిక సహాయంగా అందించారు.

గజ్వేల్‌లో జాతీయ న్యాయ సేవా దినోత్సవం

గజ్వేల్ టౌన్, నవంబర్ 9 (ప్రభాతవార్త):

జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని గురువారం గజ్వేల్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ సౌమ్య, అదనపు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంకల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత అట్టడుగు వర్గాల వరకు న్యాయం చేరువవ్వాలని అన్నారు. 1987లో న్యాయ సేవాధికార సంస్థల చట్టం తీసుకువచ్చారని, 1995 నవంబర్ 9న అమలులోకి వచ్చిందని చెప్పారు. ఈ చట్టం ద్వారా అన్ని వర్గాల వారు ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా నియమితులైన పారావాలంటీర్లు ప్రజల వద్దకు వెళ్ళి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఏదైనా విషయం పరిష్కరించడానికి వీలు లేకపోతే న్యాయమూర్తుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజలకు సత్వర న్యాయం చేకూరేందుకు లోక్ అదాలత్‌లు చైతన్య పరిచేందుకు న్యాయ విజ్ఞాన సదస్సులను న్యాయ సేవాధికార సంస్థ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరికృష్ణ, న్యాయవాదులు, సోషల్ వర్కర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు దేశబోయిని నర్సింలు, సిబ్బంది నర్సింహ్మాచారి, యామిని, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌కి జీత్ గ్యారెంటీడ్ పథకంతో పండుగ వేడుకలు

ప్రముఖ డౌన్‌స్ట్రీమ్ ఎనర్జీ కంపెనీ నయారాఎనర్జీతమ వినియోగదారులకు ప్రత్యేకమైన రివార్డింగ్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో తమ వార్షిక ప్రత్యేక పండుగ పథకం సబ్‌కి జీత్ గ్యారెంటీడ్‌ని ప్రారంభించినట్లు ప్రకటించిది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి కస్టమర్ ప్రత్యేక పండుగ సీజన్‌ను ఆస్వాదించడమే కాకుండా రూ.రెండువందలు మరియు అంత కంటే ఎక్కువ పెట్రోల్ కొనుగోళ్లపై రూ.వెయ్యివరకు హామీ ఇవ్వబడిన ఇంధన వోచర్‌లను కూడా అందుకుంటారు.

సిద్దిపేట స్టేడియంలో రంజీ క్రికెట్ పోటీల నిర్వహణకు కృషి చేస్తా

హెచ్‌సిఎ అధ్యక్షులు జగన్‌మోహన్‌రావు

క్రికెట్ స్టేడియాన్ని పరిశీలిస్తున్న హెచ్‌సిఎ అధ్యక్షులు జగన్‌మోహన్‌రావు

సిద్దిపేట రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త :
సిద్దిపేట స్టేడియంలో భవిష్యత్‌లో రంజీ క్రికెట్ పోటీల నిర్వహణకు తన వంతు కృషి చేస్తానని హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్ రావు అన్నారు. గురువారం సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని క్రికెట్ స్టేడియాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో సిద్దిపేట స్టేడియంలో టిపిఎల్ మ్యాచ్‌లను అడేలా చొరవ చూపినట్లు తెలిపారు. సిద్దిపేటలో శిక్షణ పొందిన క్రీడాకారులు అఫ్రిది, అబాదల్ రంజీ క్రికెట్ మ్యాచ్ స్థాయిలో అడడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఒక్కరి సొత్తు కాదని ఇది తెలంగాణ ప్రజల సొత్తు అన్నారు. హైదరాబాద్ తరహాలో తెలంగాణ వ్యాప్తంగా అంతర్జా తీయ స్థాయిలో సిద్దిపేట స్టేడియం ఉందన్నారు. మంత్రి హరీష్‌రావు మందు చూపుతో స్టేడియంలో అన్ని వసతులు కల్పించారని తెలిపారు. భవిష్యత్‌లో ఫిల్మ్ స్టార్స్, ఎమ్మెల్యే 11 పేరిట సెలెబ్రిటి మ్యాచ్‌ల ను సిద్దిపేట స్టేడియంలో నిర్వహించేలా చూస్తానని తెలిపారు. హెచ్‌సిఏ సిద్దిపేట క్రికెట్ స్టేడియాన్ని అభివృద్ధి చేయడానికి పూర్తిగా సహకరిస్తుందన్నారు. బోర్డింగ్ మిషన్‌ను సిద్దిపేటకు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్, జగన్‌మోహన్‌రావు సత్కరించారు. విజయ్, మహేష్, మజీద్, బాబు,అబ్దుల్, శ్రీధర్, అమిర్ జానీ తదితరులు పాల్గొన్నారు.



సదాశివపేటలో అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్

ఆలయాల్లో బిఆర్ఎస్ అభ్యర్థి పూజలు

సదాశివపేట, నవంబరు 9, ప్రభాతవార్త: సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ గురువారం నామినేషన్ వేసేందుకు వెళ్లే ముందు ఆలయాల్లో పూజలు, కన్నతల్లి ఆశీర్వాదం, గురుస్వాముల, అర్చకుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. పట్టణంలోని అయ్యప్పస్వామి, మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాల్లో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో అర్చకులు నరేష్‌సందీప్ వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్పగురుస్వాములు సుధాకర్ గురుస్వామి, నాయుడు గురుస్వామి, రవి గురుస్వామి, సోము గురుస్వామిల ఆశీర్వాదం, ఇంట్లో మాతృమూర్తి ఆశీస్సులు అందుకుని సోదరుడు చింత గోపాల్, తనయుడు చింత సాయినాథ్, కుటుంబ సభ్యులతో రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుని సాధాసీదాగా నిమినేషన్ వేసేందుకు బయలు దేరారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలకు మాయ మాటలు చెప్పి, మోసం చేసే తత్వం తనది కాదన్నారు. పూటకో మాట, గంటకో వేషం వేసే విధానం తనది కాదన్నారు. ప్రజల సంక్షేమానికి చివరి రక్తం బొట్టు వరకు ధర్మబద్ధంగా పోరాడుతానన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవు

-మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

ముద్దపూర్‌లో ఇంటింటి ప్రచారంలో చిన్నారిని లాలిస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి

పాపన్నపేట, నవంబరు 9, ప్రభాతవార్త: రానున్న శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాల పాలుకాకతప్పదని మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ముద్దపూర్, రామతీర్థం, నార్సింగిరావు పల్లి తండా, మొదల్ల కుంట తండా, కందిపల్లి, అమ్రియతండా, పాత లింగాయపల్లి, కొత్త లింగాయపల్లి, చీకోడ్, కొంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే అసైన్‌మెంట్, పోడు భూములకు భూహక్కులు కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు తీరుపై వ్యంగస్త్రాలు సంధించారు. పద్మాదేవేందర్‌రెడ్డి వెంట మెదక్ మాజీ ఎమ్మెల్యే పి శశిధర్‌రెడ్డి, జిల్లా రైతు కమిటి అధ్యక్షులు సోములు, మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగన్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు గురుమూర్తిగౌడ్, లింగారెడ్డి, దానయ్య, నవీన్, రాణి కిష్టయ్య, విజయ తిరుపతిరెడ్డి, ప్రవంతి శ్రీనివాస్, సబితా రవీందర్, మార్కెట్ కమిటి చైర్మన్ వెంకట్‌రెడ్డి, సాయిలు, పెంటయ్య, నాయకులు దుర్గయ్య, వెంకటేశం, బాలకిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదిగల మహా విశ్వరూప మహాసభ కరపత్రం ఆవిష్కరణ

కంట్లో మాదిగల మహా విశ్వరూప సభ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

కంట్, నవంబరు 9, ప్రభాతవార్త: ఈ నెల 11న నిర్వహించనునన మాదిగల మహా విశ్వరూప మహాసభను ప్రతి మాదిగ బడ్డ విధిగా తరలిరావాలని ఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన కంట్లో ఎంజెఎఫ్ మండల నాయకులతో కలిసి విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం విజయ్‌కుమార్ మాట్లాడుతూ మహా సభకు ముఖ్య అతిథిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరువుతున్నారన్నారు. దళితల న్యాయమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణ పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో ప్రవేశపెట్టి మాట నిలుపుకోవాల్సిన అవసరం ఉందని సభ ద్వార తెలియచేయాల్సిన అవసరం ప్రతి దళిత బిడ్డపై ఉందన్నారు.ఎంజెఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు ఎం దేవదాస్, మండల కన్వీనర్ ఎం రమేష్, కన్వీనర్ ఆర్ సంజీవ్, ఎంనాగప్ప, ఎంఆర్‌పిఎస్ గ్రామ అధ్యక్షులు బి సీమన్ పాల్గొన్నారు.

ఊపందుకున్న నామినేషన్ల పర్వం

జహీరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త: జహీరాబాద్ ఎస్సీ అసెంబ్లి స్థానానికి గురువారం నామినేషన్ దాఖలు జోరందుకుంది. ఆయా పార్టీల నాయకులు, స్వతంత్ర అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకుల తరఫున మద్దతు దారులు నామినేషన్‌లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డికి అందచేశారు. గురువారం బిఆర్ఎస్ తరఫున అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు, కాంగ్రెస్ తరఫున కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ ధర్మపత్ని ప్రమీల, బిఎస్పి అభ్యర్థి జంగం గోపి తరఫున మద్దతు దారులువిద్యార్థుల రాజకీయ పార్టీ తరఫున బి సిద్దార్థ్, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున మర్రి దుర్గేష్, ప్రజా శాంతి పార్టీ తరఫున దశరథ్, ఐపిబి పి పార్టీ తరఫున బాబు దుర్గయ్య రామల, ఆదార్‌పార్టీ తరఫున ఏ నరసింహులు, స్వతంత్ర అభ్యర్థిలుగా మొగుడంపల్లి ఆశీపప, ఏర్పుల అశోక్‌లు నామినేషన్‌లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి పేర్కొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయండి : గడ్డం శ్రీనివాస్

చిన్నశంకరంపేట,నవంబర్ 9,ప్రభాతవార్త: మెదక్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి పంజా విజయ్ నామినేషన్ బైక్ ర్యాలిని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ఎన్నికల ఇంచార్జి ఈశ్వర్ సింగ్ ఠాకూర్, జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. గురువారం నాడు పట్టణ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్‌గౌడ్, సినియర్ నాయకులు వనం నర్సింలు, పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు స్వామి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు నరేష్ నాయక్, శక్తి కేంద్ర ఇంచార్జిలు మేడి శ్రీనివాస్, మూర్తి శంకర్,శేఖర్‌గౌడ్, బాబు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థులు,న్యాయవాదులు

హౌన్నాపూర్ పాలిటెక్నిక్‌లో జాతీయ న్యాయ సేవా దినోత్సవం

చౌటకరు, నవంబరు 9, ప్రభాతవార్త: జాతీయ న్యాయ సేవ దినోత్సవంను పురష్కరించుకుని జిల్లా లీగల్ సెల్ అధారిటీ సివిల్ జడ్జీ హనుమంతరావు ఆధ్వర్యంలో మండలంలోని హౌన్నాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం జాతీయ న్యా సేవ దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, నాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయమూర్తి హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పొంది ఉండాలన్నారు. క్రమ శిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం తధ్యమన్నారు. తమకు అన్యాయం జరిగితే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల హెడ్ వెంకటరమణ, జయచంద్ర, శివకుమర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు న్యాయమూర్తిని ప్రిన్సిపాల్ ఘనంగా సన్మానించారు.

నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

నామినేషన్ దాఖలు చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

జహీరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త: జహీరాబాద్ శాసన సభ స్థానానికి గురువారం బిఆర్ఎస్ తరఫున అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు నామినేషన్‌ను దాఖలు చేశారు. పార్టీ నాయకులతో కార్యాలయానికి చేరుకుని వేరు వేరుగా 4 సెట్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డికి అందచేశారు. కార్యక్రమంలో టిఎస్ ఐడిసి చైరనమన్ ఎండి తన్వీర్, డిసిసిబి చైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మొగు దంపల్లి, ఝరాసంగం మండల జడ్పీటిసి సభ్యులు అరుణ మోహన్‌రెడ్డి, వినీల నరేష్, నాయకులు గుండప్ప యాదవ్, రామకృష్ణారెడ్డి, నర్సింలు యాదవ్, వెంకటే వం, కుతుబ్‌ద్దిన్, శంకర్‌నాయక్, అనుషమ్మ, కిషన్‌రావు పవర్ పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్

నామినేషన్‌ను దాఖలు చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్

సంగారెడ్డి మున్సిపాలిటి, నవంబరు 9, ప్రభాతవార్త: సంగారెడ్డి శాసన సభ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున పార్టీ అభ్యర్థి చింత ప్రభాకర్ గురువారం నిమినేషన్‌ను దాఖలు చేశారు. సదాశివపేట పట్టణంలోని అయ్యప్పస్వామి, సదాశివపేట మండలంలోని కంబాలపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంట్లో మాతృమూర్తి ఆశీర్వచనాలు తీసుకుని సంగారెడ్డి పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి చింత ప్రభాకర్ నామినేషన్ పత్రాలను అందచేశారు. సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి రవి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి సతీమణి

నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సతీమణి ప్రమీల

జహీరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త: జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ తరఫున చంద్రశేఖర్ సతీమణి ప్రమీల గురువారం నామినేషన్‌ను కూతరు, పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డికి రెండు సెట్లను అందచేశారు. ఇంత వరకే కాంగ్రెస్ అభ్యర్థి ఒక మారు నామినేషన్ దాఖలు చేసి ఉన్నారు. శుక్రవారం మరో మారు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి చంద్రశేఖర్ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పార్టీ నాయకులుతెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన సిరిపురం ఎంపిటిసి

కాంగ్రెస్‌లో చేరుతున్న సిరిపురం ఎంపిటిసి లక్ష్మీ భీమ్లా నాయక్

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 9, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సిరిపురం ఎంపిటిసి సభ్యురాలు లక్ష్మీ భీమ్లా నాయక్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం మండల పరిధిలోని తెల్లరాళ్ల తండాలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి మండల పార్టీ నాయకులతో కలిసి గడప గడపలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తండాకు చెందిన ఎంపిటిపి సభ్యులు లక్ష్మీ భీమ్లా నాయక్, మోహన్, సుభాష్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరగా రాజిరెడ్డి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.

బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తున్న దృశ్యం

వెంకటాపూర్‌లో బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

టేక్మాల్, నవంబరు 9, ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలపై టేక్మాల్ మండలం వెంకటాపూర్‌లో గురువారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. వెంకటాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అధికార పార్టీ పథకాలను వివరించి చెప్పారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వీరప్ప మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో జరగని అవినీతే వివరిస్తు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఇందులో మండల నాయకులు భాస్కర్, అవినాష్, శ్రీనివాస్, సాయిలు, రవి, రాజయ్య, అశోక్, నాయకులతో పాటు తదితరులున్నారు.

దామోదర్ నామినేషన్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

టేక్మాల్, నవంబరు 9, ప్రభాతవార్త: కాంగ్రెస్ అందోల్ అభ్యర్థి దామోదరరాజనర్సింహ జోగిపేటలో వేయు నామినేషన్‌కు టేక్మాల్ మండల కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్‌గౌడ్, మండల కో అప్షన్ సభ్యులు మజర్, నాయకులు మెగులయ్య, కిశోర్, సాగర్, వినోద్, శంకరప్ప,గోపాల్, మహేష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, భరత్, బాలయ్య, భూషణం, సందీప్‌గౌడ్, శంకరయ్య, బ్రహ్మం గాలేశ్వర్‌లతో పాటు తదితరులున్నారు.

టిడిపికి రాం.. రాం కాంగ్రెస్‌లో చేరిక

టిడిపికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్న దృశ్యం

కొమురవెల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త: కొమురవెల్లి మండల టిడిపి అధ్యక్షులు పబ్బోజు రాములుచారి అ పార్టీకి రాం రాం పలికి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జనగామ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా అయనకు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డాక్టర్ పరమేశ్వర్, అంగరెడ్డి, బాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జహీరుద్దీన్, దుర్గారెడ్డి, రవి, లింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అందోలు అసెంబ్లీకి ఆరు నామినేషన్లు

జోగిపేట, నవంబర్ 09, ప్రభాతరవార్త: అందోలు అసెంబ్లీ స్థానానికి గురువారంనాడు ఐదు మంది నామినేషన్లు వేసినట్లు అందోలు రిటర్నింగ్ అధికారి పాండు తెలిపారు. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థిగా దామోదర్ రాజనర్సింహా, బిజెపి అభ్యర్థిగా పి.బబూమోహన్, స్వతంత్ర అభ్యర్థులుగా త్రిష, వత్తగారి డేవిడ్, బేగరి రమేష్, జి.సురేఖలు నామినేషన్లు వేసినట్లు ఆయన పేర్కొన్నారు.

గిరిజన తండాలో ఎంపిపి ఇంటింటి ప్రచారం